# GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN-SIDDIPET

## DEPARTMENT OF POLITICAL SCIENCE

## APPRECIATION 2021-2022

Lions club of siddipet honoured Dr.S.Suvarna Devi for the rocgnisation as a best social worker and best teacher.at Akshaya grand siddipet.



# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం..



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:సమాజంలో మార్పు రావాలన్న సమ సమాజం నిర్మించాలన్నా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా శర్మ,ఎంఎల్సి కూర రఘోత్తమ్ రెడ్డి అన్నారు.

శనివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి కళా నిలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆచార్య దేవోభవ పేరుతో జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదివే పేద బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు.మంత్రి హరీష్ రావు కృషితో విద్యా,వైద్యం అందరికి అందేలా జరుగుతుందని విద్యారంగంలో జిల్లాను అగ్ర స్థానంలో నిలిపేందుకు పాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉచితంగా అనేక కార్యక్రమాలు చేపడుతూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాజనర్సు,లయన్స్ క్లబ్ సభ్యులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో టీచర్ల పాత్ర కీలకమైంది

## - జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్సీ
## - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం





సిద్దిపేట, సెప్టెంబర్ 10 (జనజాగృతి)

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా శర్మ, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి లు అన్నారు. సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆచార్యదేవోభవ పేరుతో జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సిద్దిపేటలోని విపంచి కళా నిలయంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది ఉపాధ్యాయులను శాలువా, మెమొంటో, అభినందన పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. చదువుతోనే అన్ని అంశాలు ముడిపడి ఉంటాయని, ఆస్తులు, అంతస్తులు కాదని విజ్ఞానవంతుడైతే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ఏ ప్రాంతం అయితే చదువులో ముందంజలో ఉంటే ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తుందన్నారు. సమాజంలో అందరూ సమానంగా తయారు కావాలంటే ప్రతి ఒక్కరూ చదువులో సమాన స్థాయి సాధించాలన్నారు. అందుకోసం ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. విద్య వైద్యం సమానంగా ఉచితంగా అందితే అభివృద్ధి సాధిస్తుందన్నారు. మంత్రి హరీష్ రావు కృషితో విద్యా వైద్యం అందరికీ అందేలా జరుగుతుందన్నారు. విద్యా రంగంలో సిద్దిపేట జిల్లాలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు ఎంత కృషి చేయాలని సూచించారు. బంగారు తెలంగాణ ఉపాధ్యాయుల కృషితోనే సాధిస్తుందన్నారు. లయన్స్ క్లబ్ ఉచితంగా అనేక కార్యక్రమాలను చేస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తుందని . ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, లయన్స్ ప్రతినిధులు బాబురావు, ఏ. అమరనాథరావు, జ్యోతి, నారాయణ, నాగరాజు, లైన్స్ ప్రతినిధులు వినోద్ మోదాని, గంప రమేశ్, రవి, కొమురవెల్లి శేఖర్, జిల్లా జోగయ్య, భాస్కర్ రెడ్డి, సురేష్ కుమార్, రాముని భాస్కర్, అశోక రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, జోజి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.